మన రాష్ట్రం మన పత్రిక

హే రామ్!

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 3.10.2024

కరీంనగర్ KARIMNAGAR

పేజీలు: 16 Pages: 16

సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 99 || వెల (Price) రూ.6.50


దేవీ నవరాత్రుల ప్రారంభం

గురువారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-03. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్లపక్షం తిథి: పాడ్యమి రాత్రి 2-59 వరకు. నక్షత్రం: హస్త పగలు 3-31 వరకు. వర్జ్యం: రాత్రి 12-35 నుంచి రాత్రి 2-23 వరకు. రాహుకాలం: పగలు 1-34 నుంచి పగలు 3-03 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-05 నుంచి ఉదయం 10-53 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-51 నుంచి పగలు 3-39 వరకు. అమృతకాలం: ఉదయం 8-44 నుంచి ఉదయం 10-33 వరకు.



- బతుకమ్మ ఆశీస్సులు కావాలని...



ఎంగిలిపూలతో బతుకమ్మ సంబురాలు మొదలయ్యాయి. ఊరూరా కొత్త శోభను సంతరించుకున్నది. బుధవారం హన్మకొండ వేయిస్తంభాల ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

- రేవంత్ దృష్టి పడకూడదని...



సామాన్యుడిలో సర్కారు నింపిన భయమిది! ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళన ఇది! మూసీ తీరంలోని తమ ఇండ్లపై సీఎం రేవంత్, కాంగ్రెస్ దృష్టి పడొద్దని కోరుకుంటూ దిష్టి తీస్తున్న వినాయకనగర్ కాలనీ వాసులు

# మూసీని మించి కాంగ్రెస్ కంపు

## కూల్చివేతల వ్యతిరేకతను దారి మళ్లించేందుకు డైవర్షన్ పాలిట్రిక్స్

అక్టోబర్ 2 గాంధీ జయంతి..! ఒక మహిళ అర్ధరాత్రి స్వేచ్ఛగా నడిరోడ్డుపై నడిచిన రోజే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టు.. అని ప్రవచించిన బాపూజీ పుట్టిన రోజే ఒక మహిళ పట్ల సాటి మహిళే దారుణంగా వ్యవహరించింది. నిత్యం గాంధీ పేరు స్మరించే పార్టీ నుంచి బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ, సాటి మహిళ అయిన సినీనటి సమంతను నడిరోడ్డుకీడ్చి అవమానించింది.



నిన్న బతుకమ్మ పండుగకు ఆరంభం! ఒక ఆడబిడ్డను మిగతా ఆడబిడ్డలంతా ఆదరంగా గౌరమ్మగా గౌరవించుకునే ఎంగిలి పూల బతుకమ్మ రోజే మంత్రి కొండా సురేఖ, ప్రముఖ సినీ నటి సమంతను ఎంగిలి మాటలతో కించపరిచింది. అనుచిత ఆరోపణలకు దిగి వ్యక్తిత్వ హననానికి పాల్పడింది.

- మూసీ డైవర్షన్ కోసం.. రేవంత్ రాంగ్ డైరెక్షన్
- సభ్యత మరిచి మంత్రి సురేఖ దిగజారుడు భాష
- గాంధీ జయంతిన.. గాంధీభవన్ వద్ద దుర్మార్గం
- రాజకీయ దురుద్దేశంతో సినీ తారలపై బురద
- వ్యక్తిగత అంశాలను ప్రస్తావిస్తూ శీలహననం
- ఎఫ్‌టీఎల్‌ను దాటి పొర్లిన రాజకీయ మురుగు
- నీళ్ల శుద్ధి తర్వాత.. ముందు నోళ్ల శుద్ధి జరగాలె
- సురేఖ తీరుపై దేశవ్యాప్తంగా విమర్శల వెల్లువ
- పలువురు రాజకీయ, సినీ ప్రముఖుల ఖండన
- పిచ్చాసుపత్రికి పంపాలన్న అక్కినేని అభిమాలు

మహిళై ఉండీ, మంత్రిగా ఉండీ.. సభ్యత, సంస్కారాన్ని మరిచి కొండా సురేఖ సాటి మహిళలపై హీనమైన వ్యాఖ్యలు చేశారు. స్థాయిని, హోదాను మరిచి దిగజారుడు భాష వాడారు. రాజకీయ దురుద్దేశంతో సినీ ప్రముఖులను, వారి వ్యక్తిగత జీవితాలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. సినీ తారలు సమంత, రకుల్‌ప్రీత్‌పై సాటి మహిళగా చేయకూడని వ్యాఖ్యలు చేశారు. అవసరం లేకపోయినా వారి వ్యక్తిగత జీవిత అంశాలను ప్రస్తావించి శీలహననానికి పూనుకున్నారు. గాంధీజయంతి రోజున గాంధీభవన్ వేదికగా మంత్రి వాడిన జుగుప్సాకర భాషపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పలువురు రాజకీయ, సినీ ప్రముఖులతోపాటు పౌరసమాజం, కొండా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాయి. రెండురోజుల క్రితం ఎవరో సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే గగ్గోలు పెట్టారు సురేఖ. మహిళలను కించపరుస్తారా.. అంటూ నానాయాగీ చేశారు. బీఆర్‌ఎస్ నేతలు సైతం ఆమెపై సానుభూతి చూపుతూ ఆ పోస్టును తప్పుపట్టారు. అలాంటిది సాటి మహిళలపై ఆమె స్వయంగా రాయలేని, చెప్పలేని భాషలో వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఆమె ఒక్కరే మహిళ అన్నట్టు.. అటు నాగార్జున › 2వ పేజీలో



### సురేఖ వ్యాఖ్యలు అబద్ధం.. అసంబద్ధం

మీ విమర్శలకు సినీ ప్రముఖుల జీవితాలను వాడొద్దు

తక్షణమే ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి: నాగార్జున › 12

### సురేఖ క్షమాపణ చెప్పాలి

బాధ్యత గల మంత్రులే నేరస్తుల్లా ప్రవర్తిస్తే ఎట్లా? › 2

రాహుల్ గాంధీకి చేసిన ఫిర్యాదులో అక్కినేని అమల

కొండా వ్యాఖ్యలపై భగ్గుమన్న సినీరంగ ప్రముఖులు

### ఏ చెత్త మాట్లాడినా చెల్లుతదా?



ప్రజలపట్ల మీరు బాధ్యతగా ఉంటారనుకోవడం మూర్ఖత్వం

మీలాంటి నాయకులను చూస్తే అసహ్యమేస్తున్నది: నాని › 12

### ఇదేం సిగ్గుమాలిన రాజకీయం



సినిమాల్లో నటించే ఆడవాళ్లంటే అంత చిన్న చూపా?: ప్రకాశ్‌రాజ్ › 2

మంత్రి సురేఖ వయసు 59 ఏండ్లు. 30 ఏండ్లపాటు రాజకీయాల్లో నలిగిన అనుభవం. ఏం మాట్లాడాలో, ఏం మాట్లాడొద్దో తెలుసని అందరం అనుకుంటాం. సినీనటి సమంత వయసు కేవలం 37 ఏండ్లు. ఆమె టాలీవుడ్‌కు వచ్చి 14 ఏండ్లు. తెలుగు రాజకీయాల గురించి ఆమెకు పెద్దగా తెలుసని అనుకోలేం. అయితేనేం మంత్రి సురేఖ బుధవారం తనపై చేసిన అసభ్య వ్యాఖ్యల మీద సమంత ఎంతో హుందాగా, మర్యాదగా, గౌరవంగా స్పందించింది. ఆమె ప్రతిస్పందించిన తీరు సున్నితంగా ఉంటూనే వాడిగా జవాబిచ్చిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## మంత్రి బాధ్యతతో మాట్లాడాలి

విడాకులు వ్యక్తిగత విషయం.. లేని పోనివి ఆపాదించొద్దు

సమ్మతితోనే విడిపోయాం.. రాజకీయాలకేం సంబంధం?

ఇతరులు ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడటం సరికాదు

సమాజంలో ధైర్యంగా నిలబడ్డ.. చిన్నచూపు చూడొద్దు

మీ రాజకీయాల నుంచి నన్ను దూరంగా ఉంచండి


మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నటి సమంత స్పందన

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి చేసిన వ్యాఖ్యలపై సినీ నటి సమంత స్పందించారు. ఓ సామాజిక మాధ్యమంలో ఒక ప్రకటన చేసిన సమంత.. మంత్రి సురేఖను సున్నితంగా మందలించారు. సమాజంలో నిలబడి పోరాడటానికి ఎంతో ధైర్యం, బలం కావాలని, దయచేసి తనను చిన్నచూపు చూడొద్దంటూ ఒకింత హెచ్చరించినంత పనిచేశారు. ఓ మంత్రి మాటలకు విలువ ఉంటుందని › 12వ పేజీలో

### కొండా సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసు

తప్పుడు ఆరోపణలపై బహిరంగ క్షమాపణకు డిమాండ్ › 2

24 గంటల్లో చెప్పకపోతే.. చట్టపరంగా చర్యలని హెచ్చరిక



### అక్కినేని కుటుంబంపై ఎందుకీ పగ? › 12

### మంత్రి వ్యాఖ్యలు సిగ్గుచేటు



మీడియాలో పతాక శీర్షికల కోసం అసత్య వ్యాఖ్యలు చెయ్యొద్దు: నాగచైతన్య › 12

తెలుగు అకాడమీ పుస్తకాలను

### ప్రామాణికంగా తీసుకోలేం!

అవి రన్నింగ్‌నోట్స్ మాత్రమే.. రెఫరెన్స్ పుస్తకాలేం కావు › 13

హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో టీజీపీఎస్సీ

### బిడ్డర్లతో అధికారుల మిలాఖత్?

సివిల్ సప్లయ్‌పై ఆరోపణల వెల్లువ

35 లక్షల టన్నుల ధాన్యంలో › 13

బిడ్డర్లు ఎత్తింది 10 లక్షల టన్నులే

అయినా గడువు పెంపు ఎందుకు?






## మూసీది లూటిఫికేషన్

### కాంగ్రెస్‌కు డబ్బుల కోసమే ప్రాజెక్టు.. రాహుల్ డైరెక్షన్‌లోనే బుల్డోజర్ రాజ్



- కాంగ్రెస్‌కు తెలంగాణ బంగారు బాతు
- పర్మిషన్లిచ్చిన అధికారుల తాట తీయాలి
- అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి మూసీ అభివృద్ధి, హైడ్రాపై చర్చించాలి
- ప్రతి అంశంపై సీఎం, మంత్రుల తలో మాట
- దమ్ముంటే మంత్రులు సెక్యూరిటీ లేకుండా మూసీ పరీవాహకంలో పర్యటించాలి
- కేంద్ర సమ్మతితోనే ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఓకే
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

దేశ వ్యాప్తంగా ఎన్నికల్లో పోటీ చేయాలంటే కాంగ్రెస్‌కు డబ్బు కావాలి. కర్ణాటక నుంచి డబ్బు రావడం లేదు కాబట్టి కాంగ్రెస్‌కు మిగిలింది తెలంగాణ ఒక్కటే. ఇది ఆ పార్టీకి బంగారు బాతులా మారింది. అందుకే రిజర్వ్ బ్యాంక్‌గా మార్చుకునేందుకు రాహుల్ బావ రాబర్ట్ వాద్రా కూడా వచ్చి మూసీని చూసిపోయిండు. -కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ) : మూసీ సుందరీకరణ ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియ అంతా రాహుల్ గాంధీయేని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. మూసీ బ్యూటిఫికేషన్ రేవంత్‌రెడ్డిది కాదని, ఇది రాహుల్ ప్రాజెక్టు అని, పైసల కోసం 'మూసీమే లూటో.. ఢిల్లీ మే బాంటో' అన్నట్టుగా రాహుల్ డైరెక్షన్‌లోనే నడుస్తున్న డ్రామా ఇదని కుండబద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీకి రిజర్వ్ › 5వ పేజీలో

## కూల్చివేతల భయంతో ఆగిన గుండె

- ఇల్లు కూలుస్తరేమోనని ఆందోళనతో గుండెపోటు
- గోల్నాక న్యూతులసీ రాంనగర్‌లో వ్యక్తి మృతి
- ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనన్న విపక్షాలు



అంబర్‌పేట, అక్టోబర్ 2: మూసీ కూల్చివేతల భయం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నది. కుటుంబానికి పెద్ద దిక్కును పొట్టన పెట్టుకున్నది. కూల్చివేతలకు ముందే ఆ కుటుంబం రోడ్డున పడింది. మొన్న కూకట్‌పల్లిలో హైడ్రా కూల్చివేతల భయంతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంటే.. తాజాగా, ఎక్కడ తన ఇంటిని కూల్చివేస్తారోనని గుండెపోటుతో మరణించాడో వ్యక్తి. అంబర్‌పేట మండల పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతమైన న్యూ తులసీరాంనగర్(లంక)కు చెందిన గానద శ్రీకుమార్ (51) మేస్త్రీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతడికి ముగ్గురు సంతానం. గత కొన్ని రోజులుగా మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఇండ్లను › 5వ పేజీలో



## గౌతమ్ అదానీతో పొంగులేటి భేటీ

- ఐటీసీ కోహినూర్‌లో మంతనాలు
- 2122రూమ్‌లో సాయంత్రం సమావేశం
- మీటింగ్‌ను గోప్యంగా ఉంచిన సర్కార్
- విడుదల కాని ఫొటోలు, ప్రెస్‌నోట్
- మీటింగ్‌లో పాల్గొన్న రాహుల్ వ్యూహకర్త

హైదరాబాద్, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రముఖ వ్యాపారవేత్త, బీజేపీతో సత్సంబంధాల ఆరోపణలున్న గౌతమ్ అదానీతో భేటీ అయినట్టు తెలిసింది. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లోని ప్రెసిడెన్షియల్ సూట్‌లో జరిగిన వీరి సమావేశ వివరాలు మీడియాకు వెల్లడి కాలేదు. అయితే, వీరిద్దరి మధ్య భేటీ జరిగిందని, సాయంత్రం 5:30 గంటలకు వీరిద్దరు సమావేశమైనట్టు సోషల్ మీడియా కోడై కూస్తున్నది. ఇది వ్యక్తిగత › 7వ పేజీలో

### ప్రభుత్వమా? ప్రైవేటు కంపెనీయా?!

ఇల్లు ఖాళీ చేస్తే రూ.25 వేల నజరానా › 5

పారితోషికంతోపాటు డబుల్ బెడ్రూం ఇల్లు

మూసీ నిర్వాసితులకు సర్కార్ దసరా ఆఫర్




### ఇజ్రాయెల్ -హెజ్బొల్లా భీకర పోరు

- లెబనాన్ భూభాగంలోకి ఇజ్రాయెల్ సైన్యం
- ఇజ్రాయెల్‌పై 100 రాకెట్లతో హెజ్బొల్లా దాడి
- ఉద్రిక్తతలతో మూడో ప్రపంచ యుద్ధ భయాలు

› 11

